ప్రతి అక్షరం ప్రజాహితం

APTEL RNI NO:2023/89112.

# ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి: 02 సంచిక 61 | 20 ఆదివారం అక్టోబర్ 2024 | పేజీలు: 4 వెల 3 /

# అమరావతికి మహర్దశ..

## రాజధాని పనులు ప్రారంభం.. చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

రాజధాని అమరావతి నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భవన ప్రాంగణంలో మంత్రి నారాయణతో కలిసి చంద్రబాబు పూజా కార్యక్రమం నిర్వహించారు. సీఆర్‌డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది. రూ.160 కోట్లతో నాడు ఏడు అంతస్తుల్లో కార్యాలయ పనులను సీఆర్డీఏ చేపట్టింది. ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించింది. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2,42,481 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనుంది. భవనం నిర్మాణం కోసం ఇప్పటివరకూ రూ.61.48 కోట్ల ఖర్చుపెట్టింది. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.160 కోట్లు ఖర్చు అవుతుందని సీఎం తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి అని చంద్రబాబు అన్నారు. ఒక రాష్ట్రం.. ఒకే రాజధాని అని మరోసారి సీఎం తెలిపారు. ఇక వైజాగ్‌ను ఆర్థిక రాజధానిగా చేస్తామన్నారు. అలాగే కర్నూల్‌లో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.



# గ్రూప్-1 పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలి..

## - బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన నగరంలోని మోహన్‌నగర్‌లోని గ్రూప్-1 అభ్యర్థులను పరామర్శించారు.అనంతరం చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బండి సంజయ్ ర్యాలీని అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై ఆయన ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. ఎలాగైనా సచివాలయం వెళ్లి తీరుతానని బండి సంజయ్ పోలీసులకు సవాల్ విసిరారు. మరోవైపు గ్రూప్-1 అభ్యర్థులు అంతా ఏకమై పోలీసులు.. గోబ్యాక్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. ఇందిరా పార్క్ వద్ద భారీగా అభ్యర్థులు చేరుకోవడంతో ఆ రోడ్డు పూర్తిగా బ్లాక్ అయింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.29 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆ జీవోను రద్దు చేయాలంటూ కోర్టులో ఇప్పటికే 20 పిటిషన్లు దాఖలు అయ్యాయని గుర్తు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్ల వ్యవస్థను సమూలంగా రద్దు చేయాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. రేవంత్ పాలన నిజాం రాజును తలపిస్తోందని కామెంట్ చేశారు. ఇప్పటికైనా గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వం మొండి పట్టు వీడాలని అన్నారు. అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్ సరికాదని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. కోర్టును కూడా ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఎవ్వరైనా హైకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనని బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పేందుకే తాను అభ్యర్థులతో కలిసి సచివాలయానికి వెళు_న్నానని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బండి సంజయ్‌కి సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ చేశారు. జీవో నెం.29పై చర్చకు రావాలని ఆహ్వానించారు

## హమాస్ ఉనికి ఎప్పటికీ సజీవమే: ఇరాన్ సుప్రీం నేత



టెహ్రాన్: ఇజ్రాయెల్ దాడిలో హమాస్ నేత యాహ్యా సిన్వర్ మృతి చెందినప్పటికీ హమాస్ ఉనికి విషయంలో ఎటువంటి సమస్య లేదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అన్నారు.ఆయన యాహ్యా సిన్వర్ మృతి చెందిన అనంతరం తొలిసారి స్పందించారు. సిన్వర్ మృతి బాధ కలిగిస్తోందని, అయినప్పటికీ ఆయన మృతితో హమాస్ ఉనికి కోల్పోయినట్లు కాదని అన్నారు."సిన్వర్ మృతి హమాస్‌కు నష్టం. ఆయన మృతి చాలా బాధాకరం. కానీ హమాస్ ప్రముఖ నేతల బలిదానంతో ముందుకు సాగడం మానలేదు. హమాస్ సజీవంగా ఉంది.. సజీవంగానే ఉంటుంది. హమాస్ నేత మరణానికి సంతాపం తెలియజేస్తున్నాం. ఆయన ఒక 'వీరోచిత ముజాహిద్'. దోపిడీ చేసే క్రూరమైన శత్రువుతో పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశారు. నిజాయితీగల పాలస్తీనా ముజాహిదీన్, యోధుల పక్షాన నిలబడటం కొనసాగిస్తాం" అని అన్నారు.ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న దాడికి ఆదేశించిన హమాస్ నాయకుడు యాహ్యా సిన్వార్ శుక్రవారం మృతి చెందారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అక్టోబర్ 17 చేసిన దాడిలో ఆయన మృతి చెందారని ప్రకటించింది. ఇజ్రాయెల్ టార్గెట్ చేసిన హమాస్ నేతల్లో ముఖ్యమైన నేత సిన్వర్ ఒకరు. ఇజ్రాయెల్ యాహ్యా సిన్వార్ చివరి క్షణాలను చూపించే డ్రోన్ ఫుటేజీని విడుదల చేసింది.మరోవైపు.. తమ నాయకుడు యాహ్యా సిన్వార్ మృతిని హమాస్ ధృవీకరించింది. గాజాలో దురాక్రమణ ముగిసే వరకు అక్టోబర్ 7న తాము బంధీలుగా చేసుకున్న ఇజ్రాయెల్ పౌరులను ఎట్టిపరిస్థితుల్లో విడుదల చేయబోమని ప్రతిజ్ఞ చేసింది

## విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు...

### - లైబ్రరీ తెరవకపోవడంపై అసహనం

మంత్రి నారా లోకేశ్ విశాఖలో పర్యటిస్తున్నారు. నగరంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నెహ్రూ బజార్ లో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయాన్ని, మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు.


ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేశ్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.

అనంతరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేశ్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఏ, బీ, సీ, డీ లు... రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేశ్ ఫోటో దిగారు



# విశాఖ శారదాపీఠంకు షాకిచ్చిన ఏపీ ప్రభుత్వం

విశాఖ శారదాపీఠంకు ఏపీ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలో 15 ఎకరాల స్థలం విలువ రూ. 220 కోట్లు అయితే... కేవలం రూ. 15 లక్షల నామమాత్రపు ధరకు శారదా పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చింది. కూటమి ప్రభుత్వ వచ్చాక ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా స్థలం అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.దాంతోపాటే,



తిరుమల కొండపై నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీని ఆదేశించింది.

# కేసీఆర్ కుటుంబానిది దోపిడీ చరిత్ర

హైదరాబాద్: నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

"హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది. కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు " అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

"దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు. ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం. కానీ 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్‌ది.

హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు... వారికి నేను హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్‌రావు, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు. మూసీలో మగ్గిపోతున్న వారికి ఇళ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం వారిని గుండెల్లో పెట్టుకుంటుంటే భారాస నేతలు గుండెలు బాదుకుంటున్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ ఫామ్ హౌస్‌ల విషయంపై అఖిలపక్షాన్ని పిలుద్దాం. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేల్చుదాం. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనా వెళదాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రజల సమస్యలు తీర్చడానికి పల్లె పండుగ కార్యక్రమం.!

**-మిట్నాల , గుంతనాల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 19:
నంద్యాల మండలం మిట్నాల , గుంతనాల గ్రామంలో జరిగిన "పల్లెపండగ కార్యక్రమం"లో అధికారులు, కూటమి నేతలతో కలసి పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ .ఈ సందర్భంగా ముందుగా మిట్నాల గ్రామంలో రూ. 12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల , డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం గుంతనాల గ్రామంలో రూ. 12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.. అలాగే గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని
కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని, ఆనాడు జగన్ రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు?. 25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు, ఉద్యానవన రైతులకోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అవినీతి, దోపిడీయే యజ్ఞంగా పనిచేశారని 14 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయాడని ధ్వజమెత్తారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అధికారులు కూడా ప్రజలు మెచ్చేలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు, మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.కొత్త పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఈఓఆర్డి , ఏఈ శంకర్ , టిడిపి నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , మిట్నాల గ్రామ టిడిపి నాయకులు టిడిపి నంద్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శీలం రాజేశ్వర్ రెడ్డి , శీలం నాగ సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చిలుకూరి రవి చౌదరి, ప్రదీప్ రెడ్డి , కేదార్ రెడ్డి, బాలసుబ్బారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి,గుంతనాల గ్రామ టిడిపి నాయకులు రామసుబ్బయ్య , కాశన్న నాగేశ్వరరావు , ఆనంద్ సర్పంచ్ మరియు అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 19: తుఫాను, పెను గాలుల వల్ల నేల బారిన పడిన వరి పంటను మహానంది మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించారు. మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లి, నందిపల్లి తదితర గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు. మరికొన్ని రోజులు పాటు తుఫాను పెను గాలులు వీచే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. ఏ గ్రామంలో ఎంత పంట నష్టం జరిగింది అనేది పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతామన్నారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, వీఆర్వో మాధవరావు తలారి కట్టుబడి ఖాజా హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.

## అన్ని పోలీస్ స్టేషన్‌లలో వాహనాల తనిఖీలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 19:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఈరోజు సాయంత్రం పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో వాహనాల తనిఖీలు మరియు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రధాన రహదారులు, ముఖ్యమైన కూడళ్ళు లలో, బస్టాండు రైల్వేస్టేషన్ లలో పోలీసులు అపరిచిత వ్యక్తుల పై ప్రత్యేక దృష్టి సాధించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.గంజాయి మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే అనార్థాలను వివరించారు. వాహనాల తనిఖీలు, అక్రమ మద్యం, మరియు పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టారు. సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సాధించడంతోపాటు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సమస్యలు ఏవైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని గ్రామాల ప్రజలకు తెలియజేశారు

# ప్రధాన మంత్రి యోజన పథకాల లక్ష్యాలను అధిగమించండి.!

**-అన్ని పథకాల లక్ష్యాల సాధనలో జిల్లాను టాప్ 5 లో ఉంచండి.**
**-మానవతా దృక్పథంతో లబ్ధిదారులకు చేయూతనివ్వండి.**
**-బ్యాంకర్లను సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**









ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 19:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేటాయించిన లక్ష్యాలను మించి వృద్ధి రేటు సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రభుత్వ పథక రుణాల మంజూరుపై జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తో కలిసి బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటరమణ, ఫైనాన్స్ లిటరసీ ప్రతినిధి ఆంజనేయులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథక రుణాల మంజూరుకు సంబంధించి సంబంధిత అధికారులతో పాటు బ్యాంకర్లు కూడా సపోర్ట్ ఇచ్చి లబ్ధిదారుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ప్రతి ఇళ్లు ఇండస్ట్రీ కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశమని పీఎంఎఫ్ఎంఈ, ముద్ర లోన్లు, చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, పిఎంఈజిపి, పశుపోషణ తదితర రుణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను సాధించలేక పోవడానికి గల కారణాలను విశ్లేషించాలని ఎల్డిఎం, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాల సాధనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రుణాలు మంజూరు చేయడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని కలెక్టర్ బ్యాంకర్లను ప్రశ్నిస్తూ... ఆలస్యం చేయకుండా బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని లబ్ధిదారుల రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిస్తూ లక్ష్యాల సాధనలో నంద్యాల జిల్లాను టాప్ 5 లో ఉంచాలన్నారు.
కౌలు రైతులకు, పారిశ్రామిక రంగాలకు, పశుపోషణకు, చేపల ఉత్పత్తిదారులకు లక్ష్యానికి మించి రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైతే అవసరం ఉందో అలాంటివారికి మానవతా దృక్పథంతో సపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాల ప్రగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఎల్డిఎంను ఆదేశించారు. నవంబర్ రెండో వారంలో జరిగే సమావేశానికి 50 శాతం లక్ష్యం పూర్తి కావాలని కలెక్టర్ బాంకర్లను సూచించారు.
సామాన్య ప్రజలకు ప్రమాద బీమా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల కింద అర్హులైన ఖాతాదారులను నమోదు చేయించి స్కీం ఉపయోగాలను వివరించాలన్నారు. 2025 జనవరి 15 వరకు 90 రోజుల పాటు గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి కేటాయించిన లక్ష్యాలను మించి అధిగమించాలని కలెక్టర్ బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు

## అత్యాచారం చేసి హత్య నిందితుడిని శిక్షించాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 19:
అశ్విని అనే విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు సన్నీ ని తక్షణమే అరెస్టు చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పరి మండలం నగరూరు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని అశ్వినిపై జరిగిన అత్యాచార హత్య ఘటన భాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని ఆమె తెలిపారు.అత్యాచార హత్య నిందితుడు సన్నీ ని తక్షణమే అరెస్టు చేసి, ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుడ్ని చట్టప్రకారం శిక్షించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## భగవద్గీత పుస్తక ప్రసాదం.. ప్రతి విద్యార్థికి అందాలి.!

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 19:
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉచితంగా అందిస్తున్న మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం ప్రతి విద్యార్థికి అందేలా పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, శ్రద్ధ వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు రెండు లక్షల పుస్తకాలు మన జిల్లాకు అందించినట్లు తెలిపారు. ఈ 30 పేజీల పుస్తకంలో మానవ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఎదురయ్యే సవాళ్ళను ఎలా అధిగమించాలో తెలుపుతుందని, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోగలరు.

## తెరుచుకోని మద్యం షాపు.. మద్యం బాబుల అవస్థలు.!

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్19:
గత నాలుగు రోజుల నుంచి మద్యం షాపు ప్రారంభం కాకపోవడంతో మద్యం బాబులు అవస్థలను ఎదుర్కొంటున్నారు. నంద్యాల జిల్లా మహానంది మండలంలో మూడు మద్యం షాపులు ఉండేవి.ప్రతుతం మూడు షాపులలో రెండు షాపులు ఒకే గ్రామంలో ఏర్పాటు చేశారు. బుక్కాపురం గ్రామ సమీపంలో ఒక షాపు ఏర్పాటు చేసేందుకు కాంట్రాక్టర్ అన్నివిధాల ఏర్పాట్లు చేశారు. అయితే మద్యం విక్రయించేందుకు అనుమతులు మంజూరు కాకపోవడంతో షాపు తెరుచుకోలేదు. అధికారుల తప్పిదామ?కాంట్రాక్టర్ నిర్లక్షమా?తెలియాల్సి ఉంది. రాజకీయ చదరంగం తోనే మద్యం షాపు విక్రయాలు నిలిచిపోయినట్లు మందు బాబులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఏపీ మోడల్ స్కూల్ డోన్ నందు నేరాలపై అవగాహన కార్యక్రమం.

**-గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలు,**

**ఆత్మహత్య ఆలోచనల నివారణ పై పాఠశాల విద్యార్థులకు అవగాహన. -సబ్ ఇన్స్పెక్టర్ కె.మమత.**

ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 19:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు 6వ నుండి ఇంటెర్ విధ్యార్తిని, విద్యార్థులతో సబ్ ఇన్స్పెక్టర్ మమత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు,ఆత్మహత్య ఆలోచనల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం





ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించవద్దు.మీ వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.ఎవరైన సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి గాని %షుషు.షఎవతీషతీఅవవ.వ్రశీజ.ఱఅ% లో 24 గంటల లోపల ఫిర్యాదు చేయండి. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ సబ్ ఇన్స్పెక్టర్ గారితోపాటు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రకాంత్ యాదవ్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 19:
మహానందిలోని ఈశ్వర్ నగర్ ప్రాంతంలో వివాదాస్పద స్థలాన్ని మండల రెవెన్యూ యంత్రాంగం శనివారం పరిశీలించింది. ఈ ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం ఒక మతానికి చెందిన వాటిని తొలగించడం వివాదాస్పదంగా మారడంతో దానిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మరియు విఆర్ఓ చలమయ్య పరిశీలించారు. తొలగింపునకు సంబంధించి కొందరు గ్రామస్తులు మహానంది పోలీసులకు ఫిర్యాదు చేశారని సోషల్ మీడియా మరియు పత్రికల్లో రావడంతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమై పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది . దీనిపై పోలీసులు కూడా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించినట్లు సమాచారం .దీనిపై మండల తాసిల్దార్ రమాదేవి వివరణ ఇస్తూ రెవిన్యూ రికార్డులు పరిశీలించిన అనంతరం చట్టపరంగా చర్యలుతీసుకుంటామన్నారు.

# విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 19:
మహానంది పుణ్యక్షేత్రంలో ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సమేతంగా మహానంది కి వచ్చిన వారికి టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.వారివెంట ఏ డి సుబ్రహ్మణ్యం, ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# విపత్కర పరిస్థితుల్లో అసంఘటిత కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలి.

**-గాలిలో దీపాలాంటివి ట్రాన్స్ పోర్ట్ కార్మికుల జీవితాలు.**

**-ట్రాన్స్ పోర్ట్ కార్మికుల జీవితాల్లో వెలుగు కోసం ఉద్యమించాలి.**

**-సీఐటీయూ రాష్ట్ర మాజీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 19:
విపత్కర పరిస్థితుల్లో అసంఘటిత కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలని సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ జి ఓ కాలనీ లోని నేషనల్ పీజీ కళాశాల కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ వర్క్ షాప్ కు ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివాజీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు విపత్కర పరిస్థితులు నెలకొన్నప్పుడు ప్రభుత్వాలు ఆటో రంగంలోనూ, రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు అదుకోవాలని డిమాండ్ చేశారు.ఆటో రంగంలో పని చేసే వర్కర్లకు, డ్రైవర్లు కు, క్లినర్లకు భద్రత లేదు,ఆదాయం లేదు, ప్రభుత్వాల నుండి ఆధారణలేదన్నారు. వీరి జీవితాలు గాలిలో దీపం లాంటివన్నారు. ఎం ఎస్సీలు,ఎంఈ డీలు,ఇంజనీరింగ్ చదివిన యువత ఉద్యోగాలు లేక ఆటో లు తోలుతు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసంఘటిత కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ కార్మికులు, ఆటో కార్మికుల జీవితాల్లో మార్పు రావాలని అందుకోసం ఉద్యమించాలని గఫూర్ పిలుపునిచ్చారు. ఆటో కార్మికులకు గుర్తింపు, రక్షణ, కావాలని, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు.ఆటో వర్కర్ల నుండి ట్యాక్స్ లు కట్టించుకుంటున్న ప్రభుత్వాలు వీరి సంక్షేమన్ని విస్మరించాయని గఫూర్ విమర్శించారు. కేరళ తరహాలో ఏపీలో రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. 10 వేల కోట్లు కేంద్రం లోను, 5 వేల కోట్లు రాష్టంలోనూ ట్రాన్స్ ఫోర్ట్ కార్మికులకు ఖర్చు పెట్టాలన్నారు. 6 లక్షల మంది ఆటో కార్మికులు ఉన్నారని వీరి సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయరో ప్రభుత్వాలను నిలదీయాలన్నారు. ఇవ్వాలన్నారు.కార్యక్రమం లోఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శివాజీ , ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు, ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి దివాకర్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం,





ఏ.నాగరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణ్, లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఎల్లయ్య, నాయకులు వీరసేన, రాష్ట్ర నాయకులు జి శ్రీనివాసరావు, పొలినాయుడు,సురేష్ ,హరిపోతరాజు, ఆటో వర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్, కర్నూలు నగరనాయకులు రాధాకృష్ణ, మహమ్మద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమందులు పట్టణ కార్యదర్శి జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్ పి వెంకట లింగం పట్టణ నాయకులు జైలాన్ , వీరితోపాటు ఆటో యూనియన్ నాయకులు నరసింహ, జమాల్, శేఖర్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్‌ను ఖండించిన నంద్యాల దూదేకుల సంఘం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 19:
కడప జిల్లా బద్వేలు శివారులో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న దస్తగిరమ్మ అనే దూదేకుల యువతి గ్యాంగ్ రేప్ కు గురై పెట్రోల్ తో నిప్పంటించిన సంఘటనను నంద్యాల దూదేకుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.

నంద్యాల పట్టణంలోని నూరు నర్సింగ్ హోమ్ ఆవరణంలో దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాబన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర కోశాధికారి పర్ల దస్తగిరి, నంద్యాల జిల్లా దూదేకుల అధ్యక్షుడు వాసవి దస్తగిరి, ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ అధ్యక్షుడు కంకర శేక్షావలి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, జిల్లా యూత్ అధ్యక్షుడు పరుపులు దస్తగిరి, పట్టణ కోశాధికారి సోమశేఖర్ తదితరులు హాజరై మాట్లాడుతూ ఈరోజు బద్వేల్ శివారులో దూదేకుల యువతిపై ఐదుగురు ఐదుగురు దుండగులు దారుణంగా గ్యాంగ్ రేప్ చేయడం కాకుండా, పెట్రోల్ పోసి నిప్పంటించి చంపాలని ప్రయత్నం చేయడము చాలా ఘోరమైన సంఘటనని నిందితులను వెంటనే అరెస్టు చేసి దారుణంగా శిక్షించాలని, వీలైతే ఎన్కౌంటర్ చేయాలని కోరుతూ తీర్మానించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్ర సంఘము ఆధ్వర్యంలో తీవ్ర రూపంలో ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. రేపు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కడపకు వెళ్లి ఆ అమ్మాయిని పరామర్శించి బద్వేల్ లో వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చడం జరుగుతుందని, వారికి అండగా రాష్ట్ర సంఘం నిలుస్తుందని తెలిపారు

# బాలఅకాడమి రవీంద్ర హైస్కూల్ పాఠశాల

**- చిన్నారులచే ఆకుపచ్చ కలర్ ఆక్టివిటి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 19:
బాల అకాడమీ రవీంద్ర పాఠశాల యందు ఈ రోజు ఆకుపచ్చ కలర్ ఆక్టివిటిని నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు మరియు బొమ్మలు తెచ్చి అలంకరించారు. ద్రాక్ష, మిరప, బెండకాయ, వంకాయ, దోసకాయ మాస్క్ లు అలంకరించుకున్నారు. చిన్నారులు నీలిరంగు మరియు పసుపు పచ్చరంగు కలిపి ఆకుపచ్చ రంగును తయారుచేశారు. ప్రకృతిలో ఎక్కడ చూసిన పచ్చదనమే కనిపిస్తుంది. రామచిలుకలు, సీతాకోక చిలుకలు, పచ్చికబయళ్ళు(గార్డెన్) చెట్లు, గాజులు ఇలా ఎన్నో ఆకుపచ్చ రంగులో ఉంటాయని చిన్నారులు తెలుసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ జాతీయ జెండాలోని ఆకుపచ్చరంగు పంట పొలాలకు ప్రతీక. ఈ రంగు ఎదుగుదలకు నిలకడకు గుర్తు,ఆకుపచ్చ రంగు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. ఆకుపచ్చ రంగు నుండి వచ్చే కాంతికిరణాలు కళ్ళకు చలువ చేస్తాయి. ఈ రంగు ఎన్నో వ్యాధులను అరికడుతుంది.
మన పర్యావరణాన్ని కాపాడేశక్తి కూడ ఆకుపచ్చ రంగుకు ఉంటుందని మన ప్రకృతే మనకు చెబుతుంది. దాని వలననే మనము మొక్కలను ఎక్కువగా నాటడం జరగాలి. దీనిని పురస్కరించుకొని పాఠశాల యందు చిన్నారులకు చెట్లను నాటి వాటిని సంరక్షించడం తెలియాలని వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మొక్కలు జీవకోటికి అత్యంత అవసరమైన ప్రాణవాయువుని అందించడంలో సహకరిస్తాయి. కావున పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు.



# నిరుపేద ముస్లిం యువతి పెళ్లికి డబుల్ కాట్ మంచం సహాయం.

**అందజేసిన టీడీపీ నాయకులు, బిస్మిల్లా ప్లైవుడ్ ప్రోప్రైటర్స్**

**షేక్ సుభాన్, షేక్ అబ్దుల్ గఫార్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 19:
నంద్యాల పట్టణానికి చెందిన నిరుపేద ముస్లిం యువతి పెళ్లికి డబుల్ కాట్ మంచాన్ని షాదీ తోఫా కింద అందజేసినట్లు టీడీపీ నాయకులు, బిస్మిల్లా ప్లైవుడ్ ప్రోప్రైటర్స్ షేక్ సుభాన్, షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు 25 వేల రూపాయలు గల డబుల్ కాట్ మంచాన్ని యువతి. పెళ్లి కోసం అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ముస్లిం సమాజంలో నిరుపేద, పెళ్ళి కాని యువతులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారికి తమ వంతుగా ఇటువంటి సహాయాలు చేయడం వల్ల పుణ్యం వస్తుందని, డబ్బులున్న ధనికులు ఇటువంటి సత్కార్యాలు చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

# పల్లె ప్రగతి కోసమే పల్లె పండగ.

**-కూటమి ప్రభుత్వ పాలనలోనే గ్రామాల అభివృద్ధి.**

**-గోస్పాడు మండలం కానాలపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి గోస్పాడు అక్టోబర్ 19:
పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి గారు
మాట్లాడుతూ అక్టోబర్ 14 నుంచి 20 వరకు 7 రోజుల పాటు జరిగే వారోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటున్న కుంటుంబాలకు ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి, మెరుగైన జీవనోపాధి కల్పన చేశామని వివరించారు. పల్లెపండగ- పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అద్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారు అన్నారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆగస్టు 23న



నిర్వహించిన గ్రామసభల్లో గుర్తించిన పనులను త్వరితగదన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గోసుపాడు ఎండిఓ
అమానుల్లా, గోస్పాడు ఎమ్మార్వో,
పి ఆర్ ఏ ఈ పుల్లయ్య , ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏ పి ఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్,
పంచాయతీ కార్యదర్శి,
ఇంజనీరింగ్ అసిస్టెంట్,
సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఏఎన్ఎం,
మహిళా కానిస్టేబుల్
అధికారులు , తదితరులు
తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి,
కానాలపల్లి గ్రామ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి,
పి .హుస్సేన్ స
కూటమి పార్టీల నాయకులు,
కార్యకర్తలు,
గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.!

**-అక్షరాల ఏడు లక్షల 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు అందించిన ఎన్ ఎండి ఫిరోజ్.**

**-మా ఆనందాలకు ఆకాశమే హద్దులు, కృతజ్ఞతలు తప్ప మీకు ఏమి చెప్పుకోగలం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 19:
నంద్యాల పట్టణం నందు న్యాయ మరియు మైనారిటీ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కు గత నెల సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకున్న బాధితులకు కేవలం ఒక నెలలోనే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు అందాయి అందుకు సహకరించిన ఎన్ఎండి ఫరూక్ కు ఎన్ఎండి ఫిరోజ్ కు కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితులు బాధితులు మాట్లాడుతూ ఎన్నో సమస్యలు డబ్బులు లేని ప్రధాన సమస్య ఆరోగ్య సమస్య అయినటువంటి మాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు రావడం చాలా ఆనందంగా ఉంది ప్రజలకు కష్టకాలంలో ఆదుకోవడం కేవలం చంద్రబాబు నాయుడుకు సాధ్యమని ఇందుకు సహకరించిన మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ కు ఎన్ఎండి ఫిరోజ్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఫిరోజ్ గారు మాట్లాడుతూ పార్టీ చూడలేదు రాజకీయం చేయలేదు రాజకీయం చూడలేదు వచ్చిన బాధితుల కష్టాలను చూసి వారికి తగిన సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న వార్డు సమస్య గాని ఎన్ఎండి ఫరూక్ గారి




కార్యాలయం మీ కోసం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుందని మీరు ఎల్లప్పుడూ నన్ను సంప్రదించవచ్చు అని గట్టి హామీ ఇవ్వడం జరిగింది.
విడుదల సుధాకర్
బొమ్మిరెడ్డి రామ సుబ్బారెడ్డి
వడ్ల ముంతుజ
షేక్ రెహనా
వడ్ల మా భాష
నిచ్చెన మెట్ల సూర్య రాధాకృష్ణ మూర్తి
వెళ్ళు చంద్రశేఖర్
ముల్లా వాహిదాభి
గుడుం చర్ల సుబ్బారావు





గంధం మర్రి
ఈ కార్యక్రమంలో 21 వ వార్డు శ్రీదేవి తిమ్మయ్య
పోలూర్ జోజీ రెడ్డి జై చంద్రారెడ్డి మా భాష
ఐలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి
రైమాల్పురం కాశన్న అమర్నాథ్ రెడ్డి
7 వార్డ్ ఇంచార్జ్ శైలాబ్ గఫార్ సద్దాం
29వ వార్డు ఇన్చార్జి మంజుల సుబ్బరాయుడు
నాగరాజు రామకృష్ణ
యాలూరు గంగుల వెంకటరెడ్డి
8 వ వార్డు ఇన్చార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ తదితరులు తెలుగుదేశం నాయకులు ఎన్ఎండి అభిమానులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు నష్ట పరిహారం ఇవ్వకుంటే పోర్టు పనులను అడ్డుకుంటాం

**- సిపిఎం చేవూరు శాఖ మహాసభ హెచ్చరిక.**

గుడ్లూరు,
గుడ్లూరు మండలం చేవూరు గ్రామ సిపిఎం పార్టీ శాఖ మహాసభ శనివారం నాడు నూతలపాటీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన చేవూరు గ్రామంలో జరిగింది. ఈ మహాసభని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ ప్రారంభిస్తూ, రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం, రోడ్డు కోసం, చేవూరు గ్రామ దళితులు సర్వే నెంబర్ 553 ఉన్న 15 ఎకరాలు భూమిని, 25 కుటుంబాల వారు ఇవ్వటం జరిగింది. కానీ అసైన్మెంట్ భూమి అనే పేరు తోటి నష్టపరిహారం ఇవ్వకుండా దళితులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. 2013 ఆర్ అండ్ ఆర్ చట్టంలో అసైన్మెంట్ భూములు సాగు చేస్తున్నప్పటికీ, పరిహారం ఇవ్వాలని ఉందని కానీ చట్టాన్ని అధికారులు ధిక్కరించి దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా దళితుల భూములకు నష్టపరహారం చెల్లించుకుంటే, నవంబర్లోపోర్టు కు, వెళ్లే వాహనాలను అడ్డుకుంటామని, ఆఫీసుబంద్ చేస్తామని పోర్టు యాజమాన్యానికి హెచ్చరిక జారీ చేశారు. పారిశ్రామిక అభివృద్ధి కి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదని అయితే, ఆ పేరుతో ప్రజలను నాశనం చేయడం సరైనది కాదని అన్నారు. పరిశ్రమల కోసం




చేవూరు గ్రామంలో భూములు తీసుకుంటున్నారు. చేవూరు కి దక్షిణం వైపు ప్రజా ప్రయోజనాల కోసం 400 మీటర్లు విడిచిపెట్టి భూసేకరణ జరగాలని, ఎకరాకి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం శాఖ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. అనంతరం సిపిఎం శాఖ నూతన కార్యదర్శిగా ఇరువురి బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు
ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ద న్యాసి, పిచ్చయ్య చేవూరి రాజగోపాల్, నూతల పాటి వెంకటేశ్వర్లు ఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు. అక్టోబర్ 30వ తేదీ గుడ్లూరు లో జరిగే, గుడ్లూరు ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలని శాఖ తీర్మానించింది.

## మున్సిపల్ పార్క్ లో ఉన్న యోగా కేంద్రానికి కమిషనర్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గం.!

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. బాబా ఫక్రుద్దీన్.**

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబాఫక్రుద్దీన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 19:
నంద్యాల మున్సిపల్ పార్క్ లో ఉన్న యోగా కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి అడ్డగోలుగా నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. బాబాఫక్రుద్దీన్ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో గత దశాబ్దాలుగా పట్టణ ప్రజలకు దీర్ఘ కాలిక రోగులను నయం చేసే రీతిలో జాతీయస్థాయిలో ఉన్న యోగ కేంద్రాన్ని ఉచితంగా ఏమాత్రం ఆశించకుండా ప్రజలకు నేర్పుతున్న ఆనంద్ గురూజీ గత పార్లమెంట్ సభ్యులు ఎస్పీ రెడ్డి సూచన మేరకు ఎంపీ నిధులతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో యోగ ఆశ్రమం నిర్మించి ప్రజలకు చేరువలో ఉన్న ఆశ్రమాన్ని ఏమాత్రం అవగాహన లేని నంద్యాల మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గ చర్య అన్నారు. నంద్యాల పట్టణంలో మున్సిపల్ స్థలాలన్నీ గతంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుడిగా చలామని అవుతున్న నాయకులు కబ్జా చేస్తే వాటిపై ఏమాత్రం విచారించకుండా నిమ్మకు నిరెత్తినట్టు ఉన్న మున్సిపల్ కమిషనర్ ప్రజా సేవ చేస్తున్న యోగా గురువు ఆనంద్ గురూజీ నిర్మించిన ఆశ్రమంపై దృష్టి పెట్టడం తగదని, పట్టణంలో ప్రతాప్ టాకీస్ వద్ద ఉన్న మున్సిపల్ స్థలములో కొంతమంది దళితులు తమ జీవనం సాగిస్తుంటే వారి కడుపు కొట్టి ఇప్పుడు అధికార పార్టీ ముసుగులో కబ్జా చేసి రెండతస్తుల భవనం కట్టినా కళ్లున్న గుడ్డి వాడలే చూస్తున్న మున్సిపల్ కమిషనర్, ఇలాంటి అనేక మున్సిపల్ స్థలాలను కబ్జా చేసిన కబ్జాకోరులపై దృష్టి పెట్టి మున్సిపల్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని, పది మందికి సేవ చేస్తున్న యోగా ఆశ్రమంపై ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు

## పరిసరాలు- పరిశుభ్రత పాటించాలి-న్యాయమూర్తి శోభ

కావలి,
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన గాలిని పీల్చుకొని ఆరోగ్యంగా జీవించాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి మరియు లోక్ పదాలకు చైర్మన్ శోభ పేర్కొన్నారు. శనివారం కావలి సబ్ కోర్టు ఆవరణలో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయస్థానాల ఆవరణను శుభ్రపరిచి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతని తెలిపారు. కోర్టు సిబ్బంది ఈ పరిసరాల పరిశుభ్రతలో పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రతను పాటించినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టిట్ విక్రమ్ సిన్హా, స్పెషల్ న్యాయమూర్తి పరశురామన్, లోక్ అదాలత్ మెంబర్ ఎం. మాలకొండ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, న్యాయవాది ఐ. సాయిప్రసాద్, న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

# వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన 9 నెలల కవలలు

కావలి, అక్టోబర్19.
కావలి పట్టణానికి చెందిన "సిద్ధార్థ్ మణికంఠ-రూపశ్రీ" దంపతుల కవలలు "తోషన్,తోషిణి" లు (9 నెలలు) ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సలో స్థానం సంపాదించారు. బేబీ ఒలింపిక్స్‌లో వీరు కనపరిచిన ప్రతిభకి ఇలాంటి అరుదైనా రికార్డ్ దక్కింది. తల్లి రూపశ్రీ మాట్లాడుతూ పిల్లలు పుట్టిన రెండో నెల నుండి ఫ్లాష్ కార్డ్ ట్రైనింగ్, టమ్మీటైమ్ ట్రైనింగ్, ఐక్యూ ట్రైనింగ్ లో శిక్షణ ఇచ్చాను అని, తమ కవల పిల్లలు లిమ్కాబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు నోబుల్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాలి అనే లక్ష్యం తో ఇప్పటి నుండే కొన్ని ప్రత్యేక క్రీడా నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నాం అని తెలిపారు. తాను 8 వ నెల గర్భగతిగా ఉనప్పుడు తీసుకున్న పేరెంటింగ్ ట్రైనింగ్ లో నేర్చుకున్న మెలుకువలు పిల్లల మానసిక ఎదుగుదలతో పాటూ 9 నెలల వయస్సులోనే వరల్డ్ రికార్డ్స్ సాదించటానికి ఉపయోగపడింది అని తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్, టీవీలకు అలవాటు పడకుండా ఇప్పటి నుండే జాగ్రత్త పడుతున్నాం అని తెలిపారు. వరల్డ్ రికార్డ్స్ ప్రతినిదులు మట్లాడుతూ పిల్లలని పెంచే విదానం లో తల్లి రూపశ్రీ ఆలోచనవిదానం చాల ప్రత్యేకముగా ఉంది అని గర్భవతిగా ఉండగానే పిల్లలపెంపకం గురించి శిక్షణ తీసుకోవడం చాల గొప్ప ఆలోచన అని అభినందించారు.

## పునకావారి వీధిలో పాములు బెడద లేకుండా చేసిన వార్డ్ ఇంచార్జ్. .గాదంశెట్టి

కావలి,
30వ వార్డు నందు పునకా వారి వీధిలో ఖాళీ స్థలంలో వర్షానికి పాములు బయటికి రాగా పక్కనే నివాసాలు లో ఉండే మహిళలు చూసి వార్డ్ ఇన్చార్జి గాదంశెట్టి వేణుగోపాల్ ఫోన్ చేయగా వెంటనే పాములు పెట్టుకొనే మనుషుల్ని పంపించి పాములు బెడద లేకుండా చేశారు. ఈ కార్యక్రమం వార్డ్ టీడీపీ నాయుకుడు పెసల పవన్ దగ్గర ఉండి పాములు పెట్టుకొనే వారికి సహాయ సహకారాలు అందిచ్చారు. అక్కడ మహిళలు ఇన్చార్జి వేణుగోపాల్ ని,పెసల పవన్ ను అభినందించారు. అక్కడ ఉన్న స్థానిక మహిళలు ఆ స్థలముయజమానికి చెప్పి పిచ్చి మొక్కలను తొలిగించమని ఇంచార్జ్ ని కోరడం జరిగింది.

# మాలకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి.

వలేటివారిపాలెం,
మాలకొండలో శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించిన ఆలయ అధికారులు. అనంతరం ఆలయ ఈవోతో ఆలయ అభివృద్ధి, భక్తులకు



అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు..